అక్టోబరు 21, 2002.

## 'ఈ' గోల్డ్ లావాదేవీలు భారతీయ నిబంధనలకు విరుద్ధం - ఆర్‌బిఐ

ఎలక్ట్రానిక్ కరెన్సీగా వ్యవహరింపబడుతున్న 'ఈ' గోల్డ్‌ను భారత్‌లో తమ లావాదేవీలలో స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చునని ఈ గోల్డ్‌కు విదేశీ కరెన్సీ హోదా ఉందన్న భ్రాంతిని ప్రజల్లో కలగజేస్తున్న కొందరు వ్యక్తుల/సంస్థల ప్రయత్నాలు బ్యాంకు దృష్టికి వచ్చాయి. ప్రవాస భారతీయులు స్వదేశానికి పంపే చెల్లింపుల కోసం 'ఈ గోల్డ్' నే ఉపయోగిస్తారని తెలిపే కరపత్రం ఒకటి దినపత్రికలతో పాటు పంపిణీ అవుతూ బ్యాంకుకు చేరింది.

'ఈగోల్డ్' అనేది ఏ దేశానికి చెందిన కరెన్సీ కాదని, ఈగోల్డ్ ను లావాదేవీల సర్దుబాటుకు వినియోగించడం ప్రస్తుతం దేశంలో ఉన్న నిబంధనలకు విరుద్ధమని రిజర్వు బ్యాంకు తేటతెల్లం చేస్తోంది. ప్రజలు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, విదేశీ కరెన్సీ మారక వ్యాపారులు, తమ కరెన్సీ లావాదేవీలలో 'ఈగోల్డ్' వాడకంపై జాగరూకత వ్యవహరించాలని రిజర్వు బ్యాంకు హెచ్చరించింది.

అల్పనా కిల్లావాలా
జనరల్ మేనేజరు

పత్రికా ప్రకటన 2002-2003/409.